● విఐటి-ఎపి విశ్వ విద్యాలయం - ఇంటెల్ (Intel) మధ్య IoTలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు,

● విఐటి-ఎపి విశ్వ విద్యాలయం-బోస్టన్ ఐటి సొల్యూషన్స్ (Boston IT Solutions) మధ్య అవగాహన ఒప్పందం

2లో

# రాజధాని వార్తలు

RAJADHANI VARTALU

Bring awareness on "World Antibiotics Awareness Week Nov18-24"

Ph: 0866-2452129, Vijayawada

9440662699 www.rajadhanivartalu.com rajadhanivartalu rajadhaniv Postal Regd No: GTR/84/2019-21 RNI: APTEL/2015/66622 స్థాపితం:2015

అమరావతి (Amaravati) సంపుటి (Vol):6 సంచిక (Issue):51 పేజీలు (Pages):4 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు వారపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Weekly) వెల(Rate):రూ.2.00 సోమవారం 21-ఆదివారం 28,నవంబర్ 2021


## భారత ఉప రాష్ట్రపతి కి విమానాశ్రయంలో ఘన స్వాగతం



**రాజధాని వార్తలు,** విశాఖ పట్నం: జిల్లాలో 4 రోజుల పర్యటన నిమిత్తం జిల్లాకు విచ్చేసిన భారత ఉప రాష్ట్ర పతి ఎమ్. వెంకయ్య నాయుడు కు విమానాశ్రయం లో ఘన స్వాగతం లభించింది. రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, జెడ్ పి ఛైర్‌పర్సన్ జిల్లి పల్లి సుబద్ర, రియర్ అడ్మిరల్ సంజయ్ సాదు, జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున,కమీషనర్ ఆఫ్ పోలీస్, మనీష్ కుమార్ సిన్హా, ఎస్.పి, బి.కృష్ణా రావు తదితరులు వారికి స్వాగతం పలికారు.

## భారతదేశ ప్రధాన న్యాయమూర్తి ఘనస్వాగతం



**రాజధాని వార్తలు,**పుట్టపర్తి:జిల్లాలో రెండు రోజుల పర్యటనలో భాగంగా భారత దేశ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ పుట్టపర్తి అతిథి గృహమునందు ఘన స్వాగతం లభించింది. ఆయనతో పాటు కర్ణాటక రాష్ట్ర హైకోర్టుప్రధాన న్యాయమూర్తి రీతూ రాజ్ అవస్థి,భారత దేశ ప్రధాన న్యాయమూర్తి సతీమణి నూతలపాడు శివమాల కుటుంబ సభ్యులు, ఆదివారం సాయంత్రం పుట్టపర్తి ప్రశాంతి సాయి నిలయం లో సాయి శ్రీనివాస అతిథి గృహం హాచేరుకున్నారు. స్వాగతం పలికిన వారిలో జిల్లా సంయుక్త కలెక్టర్ రెవెన్యూ నిశాంత్ కుమార్, సిరి, ప్రశాంతి, ట్రైనింగ్ కలెక్టర్ సూర్య తేజ, జిల్లా ఎస్పీ ఫక్కీరప్ప కాగినెల్లి, అనంతపురంఫస్ట్ సివిల్ జడ్జి రమేష్, ధర్మవరం కోర్టుజడ్జి శివ జ్యోతి, పెనుగొండ సబ్ కలెక్టర్ నవీన్, సత్య సాయి విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ సంజీవ్, రిజిస్ట్రార్ సాయి గిరిధర్, సత్యసాయి ట్రస్టు సభ్యులు రత్నాకర్, చక్రవర్తి, డాక్టర్ మోహన్, నాగానంద, పాండే, కదిరి ఆర్డిఓ వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే ఆర్కే

**రాజధాని వార్తలు:** ఇటీవల ఆత్మకూరు గ్రామంలో ప్రధాన రహదారి అభివృద్ధి పనుల్లో భాగంగా డివైడర్ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే ఆర్కే గారు, MTMC కమిషనర్ గారు, కార్పొరేషన్ అధికారులు, YSR CP నాయకులు...

డివైడర్ నిర్మిస్తున్న మెటీరియల్ నాణ్యతను పరిశీలించి కార్పొరేషన్ సిబ్బందిని అడిగి తెలుసుకొని నిర్మాణ విషయంలో ఎటువంటి లోటుపాట్లు జరగకూడదని అధికారులకు



సూచనలు చేశారు...

వీలైనంత త్వరలో నిర్మాణ పనులను పూర్తి చేయాలని, ప్రజల రాకపోకలకు ఎటువంటి ఆటంకం కలుగకుండా త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అన్నారు...

## కొవ్వొత్తులతో రైతులకు సంఘీభావ ర్యాలీ....



● అన్నదాతల ఆకాంక్షలు ఫలించి సాగు చట్టాలు రద్దు కావడం శుభపరిణామం.
● ఫలితంగా రైతుల జీవితాల్లో కొత్త వెలుగులు ప్రసరిస్తాయనీ...
● దేశంలో రైతే రాజు అన్నది మరోమారు నిరూపితమైందనీ... భావిస్తున్నాము.
● సాగు చట్టాల రద్దుకై రాష్ట్రంలో జరిగిన బందులతో సహా అన్ని కార్యక్రమాలకు మనం మద్దతు ఇచ్చిన సంగతి మీ అందరికీ తెలుసు.
● గొప్ప విజయాన్ని సాధించిన రైతాంగానికి మద్దతుగా మంగళగిరి ఎమ్మెల్యే ఆర్కే కార్యాలయం నుండి సీతారామస్వామి కోవెల మీదుగా గాలిగోపురం మీదుగా %ణతీ%. బి. ఆర్. అంబేద్కర్ గారి విగ్రహం వరకు కొవ్వొత్తులతో రైతు సంఘీభావ ర్యాలీ ఇటీవల జరిగింది.

# మూడు రాజధానుల ఉపసంహరణ బిల్లు ఆమోదం

## ● ఈ ప్రాంతం అంటే నాకు వ్యతిరేకత లేదు-సీఎం జగన్

● మూడు రాజధానులకు సంబంధించిన బిల్లుల్లోని ప్రభుత్వ సదుద్దేశాన్ని విపులంగా వివరించేందుకు..

● చట్టపరంగా గానీ, న్యాయపరంగా గానీ అన్ని సమాధానాలను బిల్లులోనే పొందుపరచేందుకు..

● బిల్లుల్ని మరింత మెరుగుపరిచేందుకు..

● అన్ని ప్రాంతాలకు, అందరికీ, విస్తృతంగా వివరించేందుకు..

● ఇంకా ఏవైనా మార్పులు అవసరమైతే వాటిని కూడా పొందుపరిచేందుకు..

● ఇంతకముందు ప్రవేశపెట్టిన బిల్లును ప్రభుత్వం వెనక్కి తీసుకుందని తెలిపారు.

**రాజధాని వార్తలు, అమరావతి:** 1953 నుంచి 1956 వరకు ఆంధ్ర రాష్ట్రానికి రాజధానిగా కర్నూలు ఉండేదని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం మూడో రోజు అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా రాజధాని అంశంపై ఏపీ అసెంబ్లీలో సీఎం వైఎస్ జగన్ ప్రసంగించారు. గుంటూరులో హైకోర్టు ఉండేదని చెప్పారు. ఈ ప్రాంతం అంటే తనకు వ్యతిరేకత లేదని, తన ఇల్లు కూడా ఇక్కడే ఉందని తెలిపారు. అయితే ఇక్కడ కనీస వసతులు లేవని చెప్పారు. కనీస వసతులకు ఎకరాకు రూ.2 కోట్లు అవుతాయిని సీఎం జగన్ తెలిపారు.

రాజధానుల వికేంద్రీకరణ బిల్లు ఆమోదం పొందిన వెంటనే మూడు ప్రాంతాలకూ న్యాయం చేసేలా మూడు రాజధానుల ప్రక్రియ ప్రారంభమై ఉంటే, ఈ రోజుకు దాని నుంచి మంచి ఫలితాలు ఈ పాటికే అందుబాటులోకి వచ్చేవని సీఎం వైఎస్ జగన్ అన్నారు. నాటి శ్రీబాగ్ ఒడంబడిక స్ఫూర్తితో, వెనకబడ్డ ఉత్తరాంధ్ర సహా అన్ని ప్రాంతాలూ కూడా సమాన అభివృద్ధి చెందాలన్న ఆకాంక్షతో వికేంద్రీకరణ బిల్లుల్ని ప్రవేశపెట్టటం జరిగిందని గుర్తుచేశారు. గతంలో కేంద్రీకరణ ధోరణులు, వీటిని ప్రజలు ఎంతగా వ్యతిరేకించారో, 2019 సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన తీర్పు ద్వారా ప్రస్ఫుటంగా వ్యక్తమయిందని తెలిపారు. మరోసారి హైదరాబాద్ లాంటి సూపర్ క్యాపిటల్ మోడల్ వద్దే వద్దని, అటువంటి చారిత్రక తప్పిదానికి ప్రభుత్వం పాల్పడరాదని ప్రజల తీర్పు స్పష్టం చేసిందని చెప్పారు. కాబట్టే వికేంద్రీకరణే సరైన విధానం అన్నది బలంగా నమ్మి అడుగులు



ముందుకు వేశామని తెలిపారు.

అన్ని ప్రాంతాలు, అన్ని కులాలు, అన్ని మతాలు.. వీరందరి ఆశలూ, ఆకాంక్షలూ ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంది కాబట్టే, వాటిని ఆవిష్కరించింది కాబట్టే, తమ ప్రభుత్వానికి గడచిన ఈ రెండున్నరేళ్లలో జరిగిన ఏ ఎన్నికల్ని తీసుకున్నా ప్రజలు మనసారా దీవిస్తూ వచ్చారని సీఎం చెప్పారు. అయితే, వికేంద్రీకరణకు సంబంధించి అనేక అపోహలు, అనేక అనుమానాలు, అనేక కోర్టు కేసులు, న్యాయపరమైన వివాదాలు, దుష్ప్రచారాలు.. ఇలా ఈ రెండేళ్ల కాలంలో వీటినే ప్రచారాలు చేశారని అన్నారు. అందరికీ న్యాయం చేయాలన్న ప్రభుత్వ సదుద్దేశాన్ని పక్కనపెట్టి, కొందరికి అన్యాయం జరుగుతుందన్న వాదనను కూడా కొంతమంది ముందుకు తోయడం కూడా మన కళ్లతో చూశామని అన్నారు.

ఈ నేపథ్యంలో మూడు రాజధానులకు సంబంధించిన బిల్లుల్లోని ప్రభుత్వ సదుద్దేశాన్ని విపులంగా వివరించేందుకు, చట్టపరంగా గానీ, న్యాయపరంగా గానీ అన్ని సమాధానాలను బిల్లులోనే పొందుపరచేందుకు, బిల్లుల్ని మరింత మెరుగుపరిచేందుకు, అన్ని ప్రాంతాలకు, అందరికీ, విస్తృతంగా వివరించేందుకు ఇంకా ఏవైనా మార్పులు అవసరమైతే వాటిని కూడా పొందుపరిచేందుకు, ఇంతకముందు ప్రవేశపెట్టిన బిల్లును ప్రభుత్వం వెనక్కి తీసుకుందని తెలిపారు.

అదేవిధంగా ఇంతకుముందు చెప్పిన అన్ని అంశాలను పరిగణలోకి తీసుకుని, మళ్లీ పూర్తి, సమగ్రమైన, మెరుగైన బిల్లుతో సభ ముందుకు వస్తుందని పేర్కొన్నారు. విస్తృత, విశాల ప్రజా ప్రయోజనాలను కాపాడేందుకే ఈ నిర్ణయం తీసుకుంటున్నామని సీఎం జగన్ స్పష్టం చేశారు.

**త్వరలోనే సమగ్రమైన పూర్తి వికేంద్రీకరణ బిల్లుతో ముందుకు వస్తాం: సీఎం జగన్**

► మూడు రాజధానుల ఉపసంహరణ బిల్లుకు ఏపీ శాసనసభ ఆమోదం తెలిపింది. త్వరలోనే సమగ్రమైన పూర్తి వికేంద్రీకరణ బిల్లుతో ముందుకు వస్తామని సీఎం జగన్ ప్రకటించారు. అనంతరం సభ వాయిదా పడింది.


Reachout to 5 Lakh readers
via Rajadhani Vartalu
# 9440662699



● క్షమాపణ నాటకం - 2లో
● నైపుణ్యానిదే భవిష్యత్తు - 3లో
● మద్దతు ధరకు చట్టబద్ధత - 3లో
● మూలవాసులపై వ్యవస్థల మూకుమ్మడి దాడిని నిలువరించే ప్రయత్నమే 'జై భీమ్' - 4లో



For Advertisement in Rajadhani Vartalu Calendar-2022, Call 9440662699




న్యాయస్థానం నుండి దేవస్థానం పాదయాత్ర లో కావలి సమీపం లో హై కోర్ట్ సీనియర్ న్యాయవాది డి యస్ యన్ వి ప్రసాదబాబు బృందం...

# గాలి మాటలు పైపైకి...విలువలు పాతాళం లోకి...

## ● అసెంబ్లీ లో దిగజారుతున్న నేతల వ్యక్తిత్వాలు...

**రాజధాని వార్తలు, అమరావతి:** విభజన అనంతరం ఆంధ్ర ప్రదేశ్ లో ప్రధానంగా రెండే రాజకీయ పార్టీలు పోటీ పడుతున్నాయి. అది ఆరోగ్యకరమైన పోటీ అయితే సమస్యే లేదు. కానీ ఇరు పక్షాలు పరస్పరం దారుణమైన విమర్శలు చేసుకుంటూ, రాజకీయ కాలుష్యాన్ని పెంచుతున్నాయి.ప్రజాస్వామ్యంలో ఓటు కు ఉన్న విలువ అంతా ఇంతా కాదు. ప్రజా తీర్పు ద్వారా అధికారం లో కి ఒక పార్టీ వస్తే, దాన్ని గౌరవించాలి అనే సంస్కృతి మసక బారుతోంది. ఈ రాష్ట్రంలో అధికార, ప్రతిపక్షాలు ఆగర్భ శత్రువులు గా కలహించుకోవడం ఎక్కడా లేని విపరీత పరిణామంగా ఉంది. ఒక మాటంటే వంద మాటలు అవీ మామూలు మాటలు కాదు. కత్తిపోట్ల వంటి మాటలు.. ఒకప్పుడు అసెంబ్లీ సమావేశాలను ఆసక్తిగా జనం చూసే వారు. సునిశితమైన విమర్శలు, చలోక్తులు వినపడేవి. ఇంకా వెనక్కి వెళ్తే కేవలం ప్రింట్ మీడియా మాత్రమే ఉండే రోజులలో అసెంబ్లీ లేదా లోక్ సభ సమావేశాల కవరేజ్ చాలా బాగుండేది. సమావేశాల్లో జరిగిన అర్థవంతమైన చర్చల రిపోర్ట్ మాత్రమే కాకుండా," సైడ్ లైట్స్ " అనీ, "అవీ ఇవీ" అనే శీర్షికలతో ఆయా లాన్స్ లో, మంత్రుల లాబీస్ లలో వివిధ పక్షాల నేతలు సరదాగా మాట్లాడుకునే సంగతులు కూడా అందించే వారు.




**రోజులు మారాయి... రోజులతో పాటు విలువలు మారుతున్నాయయి...**

ఇటీవల ఏపీ సీఎం ను ప్రెస్ మీట్ లో ఒక టీడీపీ నేత ఓ బూతు పదం తో ఏడా పెడా విమర్శించడం సంచలనం రేపింది. దాని మీద ఓ వారం పది రోజులు మీడియా ఫోకస్ పెట్టింది. ప్రస్తుతం ఆ పదం పై రీసెర్చ్ జరుగుతోంది. అది బూతు పదమా? లేక సాధారణ పరుష పదమా అనే చర్చ నడుస్తోంది. ఆ రోజు సదరు నేతను టీడీపీ అధినేత గానీ, ఇతర నేతలు గానీ మందలించిన దాఖలా కనపడలేదు. ఆతర్వాత జరిగిన రభస, దాడులు, అరెస్టులు అందరికీ విదితమే.

ఇక తాజాగా అసెంబ్లీ సమావేశాలలో మాజీ సీఎం చంద్రబాబు నాయుడు వర్సెస్ వైసీపీ మంత్రులూ, ఎమ్మెల్యే ల నడుమ సాగిన వాదనలు, పరుష పదజాలం... మైక్ లేకుండా మాట్లాడారు అంటున్న జుగుప్స కలిగించే మాటలు సామాన్య ప్రజలను నివ్వెర పరిచాయి. టీవీలో ప్రసారం అవుతున్న సదరు వివాదాస్పద వ్యాఖ్యలు, వగైరాలు రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలన మయ్యాయి.

**స్పాంటేనియస్ గా స్పందించ లేక పోయారు**

అసెంబ్లీ లో ఆరోజు పరిస్థితి దిగ జారుతుందని విచక్షణ కలిగిన ఎవరికైనా స్ఫురిస్తుంది. కానీ స్పీకర్ రోటీన్ గా సైలెన్స్...సైలెన్స్ అంటూ గొడవను ఆపడానికి ప్రయత్నిం చారు గానీ సన్నివేశం తీవ్రతను అంచనా వేయలేక పోయారు. సీఎం సైతం సాధారణ స్థాయిని దాటి ముందుకు వెళ్తుందని గ్రహించలేక పోయారు. వీరిద్దరి ఈ వైఫల్యం కారణంగా ఇది మేజర్ న్యూసెన్స్ గా మారిపోయింది. సమావేశం లో ఆ సమయంలో స్పీకర్ లేచి నిలబడి, సభను అదుపు చేయడమో, లేదా హద్దు దాటిన ఇరు పక్షాల సభ్యులను సస్పెండ్ చేయడమో చేసినట్లైతే సభా గౌరవం నిలబడేది.

ప్రస్తుత స్పీకర్ గా తమ్మినేని తాను ప్రమాణ స్వీకారం చేసిన తరువాత సభ్యులకు అద్భుతమైన సందేశం ఇచ్చారు. ఆమేరకు ఆయన స్పందించినట్లయితే, ఇంత రభస జరిగేది కాదని చెప్పవచ్చు.

ఇకనైనా అసెంబ్లి సమావేశాల్లో గానీ, ప్రెస్ మీట్ లలో గానీ అన్ని పార్టీలు, సంయమనం పాటించాలి. అలా జరగని నాడు ఆంధ్రా గౌరవం జాతీయ స్థాయిలో దిగజారే ప్రమాదం ఉంది.

# పరిశోధనలే లక్ష్యంగా ఐఐసీటీతో ఎస్ఆర్ఎం

● **పరిశోధనలే లక్ష్యంగా ఐఐసీటీతో ఎస్ఆర్ఎం ఎంవోయూ - రెండు సంస్థల మధ్యా కుదిరిన అవగాహన ఒప్పందం**

**రాజధాని వార్తలు, అమరావతి:** అంతర్జాతీయ విద్యా ప్రమాణాలతో ముందుకు పోతున్న ఆంధ్రప్రదేశ్ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ పరిశోధనల విస్తృతి దిశగా మరో ముందడుగు వేసింది. ప్రతిష్టాత్మక కౌన్సిల్ ఫర్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ - ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీతో ఇటీవల శాస్త్ర సాంకేతిక బంధాన్ని ఏర్పర్చుకుని పరస్పర సహకారంతో వివిధ రంగాల్లో పరిశోధనలు జరిపేందుకు సమాయత్తమైంది.

హైదరాబాద్ లోని సీఎస్ఎఆర్, ఐఐసీటీలో ఆ సంస్థ డైరెక్టర్ డాక్టర్ ఎస్ చంద్రశేఖర్‌ను కలిసి అవగాహన పత్రాలను అందజేసింది. సీఎస్ఐఆర్ తరపున డైరెక్టర్ డాక్టర్ చంద్రశేఖర్, ఎస్ఆర్ఎం తరపున ప్రొ వైస్ ఛాన్సలర్ ఆచార్య డి నారాయణరావులు ఎంవోయూ పత్రాలపై సంతకాలు చేశారు.

శాస్త్ర సాంకేతిక రంగాల్లో విస్తృత పరిశోధన, శాస్త్రీయ అవగాహనలు ప్రధానాంశాలుగా పదేళ్ల పాటు రెండు సంస్థల మధ్యా శాస్త్ర సాంకేతిక



పరిశోధనలు కొనసాగేలా ఎంవోయూలో పేర్కొన్నారు. ఎంపిక చేసిన రంగాల్లో బోధన, పరిశోధన, శిక్షణలతో పాటు శాస్త్రవేత్తలు, పీహెచ్ డీ విద్యార్థుల పరస్పర మార్పిడి, వాణిజ్యపర అవకాశాల విస్తృతికి దోహదపడే అంశాలపై వర్క్ షాప్ల నిర్వహణకు పరస్పరం సహకారం అందించుకోవాలనీ ఐఐసీటీలో ఉన్న అత్యాధునిక సదుపాయాల వినిమయం, ప్రొఫెసర్ల నైపుణ్య మెరుగుదల, శిక్షణ వంటివి సంయుక్తంగా జరగాలని అవగాహనా ఒప్పందంలో పేర్కొన్నారు.

అనంతరం డాక్టర్ చంద్రశేఖర్, ఆచార్య నారాయణరావులు మధ్య ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో అటల్ ఇన్నోవేషన్ సెంటర్, సంయుక్త అనలిటికల్ సెంటర్ ఏర్పాటుపై చర్చలు జరిగాయి. ఈ కార్యక్రమంలో డాక్టర్ శైలజ, డాక్టర్ ఎం. చంద్రశేఖరమ్, డాక్టర్ ప్రతిమా మయంకర్, డాక్టర్ అనిల్ సురేష్, డాక్టర్ ఎస్ మన్మాథలు పాల్గొన్నారు.

# రాజధాని వార్తలు


## పిల్లలను చదివించండి...

చదువుతోనే మన భవిషత్తు ముడిపడి ఉందనేది నిర్వివాదాంశం. గతంలో కంటే ఇప్పుడు చదవటానికి, చదివించుకోవటానికి ఇప్పుడున్న అవకాశాలు అనేకం.అభిరుచి , అభిలాష ఉండాలేకాని చదివి సాధించ లేనిది ఏమీ లేదు.పైగా ప్రభుత్వం, అనేక స్వచ్ఛంద సంస్థలు ప్రోత్సాహాలు ఈ నాటి విద్యార్థి, విద్యార్థినులకు అందిస్తున్నాయి. తల్లి దండ్రులు ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న అవకాశాలు అందిపుచ్చుకుని తమ పిల్లలను చదివించోకోవాలి.

ప్రస్తుత ప్రభుత్వం విద్యను అందించటానికి అనేక సంస్కరణలను తెచ్చింది. ఆదిశగా తెచ్చిన అమ్మఒడి, విద్యాదీవెన, వసతి దీవెన, పాఠశాలల మౌలిక సదుపాయాలను నాడు-నేడు ద్వారా అభివృద్ధి చేయటం వంటి పథకాలను ప్రవేశ పెట్టింది. అమ్మఒడి పథకం ద్వారా పాఠశాలల కు వెళ్లి 75 శాతం నమోదు చేసుకున్న విద్యార్థులకు సంవత్సారానికి 15 వేల రూపాయలను విద్యార్థుల తల్లులకు ప్రభుత్వం నేరుగా జమ చేస్తోంది. క్షేత్ర స్థాయిలో ఈ పథకం వల్ల విద్యార్థులు పాఠశాలలకు వెళ్లే సంఖ్య పెరిగింది. కొంతమంది తల్లిదండ్రులు ఈ పథకం ఉపయోగించుకోవట్లేదు. కచ్చితంగా పిల్లలను పాఠశాలకు పంపి చదివించుకోవాలి. తర్వాత వసతి దీవెన ద్వారా ఆర్థిక సహాయం అందిస్తోంది. అలాగే విద్యాదీవెన ద్వారా పూర్తి ఫీజు రీయింబర్సుమెంట్ ప్రభుత్వం విద్యార్థుల తల్లుల ఖాతాలో వేస్తోంది. గతంలో కంటే భిన్నంగా పూర్తి ఫీజును ప్రభుత్వం నాలుగు దఫాలుగా చెల్లిస్తోంది. ఈ పథకంద్వారా 14 (2021) లక్షల విద్యార్థులు లబ్ధిపొందటం జరిగింది. అలాగే పాఠశాలలో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తోంది.

ప్రజలు విద్యారంగంలో తీసుకొచ్చిన ఈ పథకాలను సద్వినియోగించుకోవాలి. విద్యార్థులందరూ ప్రభుత్వ ప్రోత్సాహకాలను అందిపుచ్చుకొని చదువుకోవాలి. అపుడే తాము తమకుటుంబాలకు సహాయ సహకారాలను అందించా గలుగుతారు. చదువుతోనే మన భవిషత్తు ఉండి, వివిధ రాజకీయ నాయకుల ప్రలోభాలకు లొంగకుండా ఉండగలరు. తాము కూడా ఆర్థికంగా స్థిరపడగలరు. తమ స్థానికులకు, తమ గ్రామాలకు, తమ దేశ అభివృద్ధి లో భాగం కాగలరు.

### మనిషి పుట్టుక, జీవనం అంతా ఇక అక్కడే!! మరి భూమి?



**రాజధాని వార్తలు, డెస్క్:** పుట్టుక అంతరిక్షంలోనే ఉండబోతుందా? మనిషి మనుగడ అక్కడే కొనసాగనుందా? అప్పుడప్పుడు చుట్టపు చూపుగా భూమ్మీదకు వచ్చి చూసిపోతుంటాడా?.. ఈ ప్రశ్నలన్నీ ఇప్పటికైతే అతిశయోక్తి కావొచ్చు! కానీ, భవిష్యత్తులో ఇదే జరిగి తీరుతుందని అంచనా వేస్తున్నాడు అమెజాన్ బాస్ జెఫ్ బెజోస్.

ఇగ్నాటియస్ ఫోరమ్ 2021లో 'స్పేస్ ట్రావెల్, భవిష్యత్తులో దాని సామర్థ్యం' అంశం మీద బ్లూఆరిజన్ ఓనర్ హోదాలో జెఫ్ బెజోస్ ప్రసంగించాడు. కొన్ని వందల సంవత్సరాలు గడిచాక.. మనిషి పుట్టేది అంతరిక్షంలోనే!. అక్కడే స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకుని మనిషి బతుకుతుంటాడు. అప్పటికి భూమి ఒక పరిరక్షక గ్రహంగా ఉంటుంది. దానిని చూసేందుకు మనిషి టూరిస్టుగా మారిపోతాడు. కాబట్టి, భూమిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ఆయన వ్యాఖ్యానించాడు.

"భూమి ఎంతో విలువైన గ్రహం. కోట్లలో పెరుగుతున్న జనాభాతో భూమ్మీద ఒత్తిడి ఉంటోంది. ఈ కారణంతోనే రాబోయే రోజుల్లో వృక్ష, జంతు సంపద తగ్గిపోవడం ఖాయం. కాబట్టి, పెరుగుతున్న జనాభాకు తగ్గట్లు నివాసయోగ్యమైన ప్రాంతం వెతుక్కోవడంలో తప్పేముంది?. అంగారకుడి లాంటి గ్రహాల మీద జీవనం ఏర్పరుచుకోవడం వల్ల భూమి భారాన్ని తగ్గించొచ్చు. విలువైన జీవన సంపదతో కూడిన అద్భుతమైన పర్యాటక ప్రదేశంగా భూమిని తీర్చిదిద్దుకోవచ్చు. అందుకు బీజం వేసిది స్పేస్ టూరిజమే" అంటూ వ్యాఖ్యానించాడాయన.

## కంగనారౌనత్ విలాసవంత మైన యాచకురాలు

- దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలి
- సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కే నారాయణ



**రాజధాని వార్తలు:** దేశ స్వతంత్ర ఉద్యమాన్ని అవమానిస్తూ కంగనా రౌనత్ చేసిన వ్యాఖ్యలపై సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశానికి 1947లో వచ్చింది స్వాతంత్రం కాదు అని భిక్ష అని కంగనా పేర్కొనడంపై తీవ్రంగా స్పందించారు. కంగనా ఒక విలాసవంతమైన యాచకురాలు అంటూ మండిపడ్డారు. ఆమెకు పద్మ శ్రీ అవార్డు ఎలా వచ్చిందో అందరికి తెలుసునని పేర్కొన్నారు. దేశ స్వతంత ఉద్యమంపై మాట్లాడే అర్హత ఆమెకు లేదని...ఆమెకే కాకుండా ఆమెకు పద్మశ్రీ ఇచ్చిన బిజెపి, ఆర్ యెస్ యెస్ లకి కూడా లేదంటూ పేర్కొన్నారు. మోడీ ప్రధాని అయ్యాకే దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది అని చెప్పడం ఆమె బానిస మనస్తత్వానికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. ఆమె చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తునట్టు పేర్కొన్నారు. తక్షణమే దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండు చేశారు. లేకపోతే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు.

## వికేంద్రీకరణపై ప్రజల్లో అపోహ ఉంది-మంత్రి పేర్నినాని



**రాజధాని వార్తలు,** అమరావతి: మూడు రాజధానుల పరిపాలన వికేంద్రీకరణ బిల్లును వెనక్కు తీసుకుంటున్నట్లు రాష్ట్రశాసన సభ ప్రకటించింది. ఈ సందర్భంగా మంత్రి పేర్నినాని మాట్లాడుతూ.. రాజధాని వికేంద్రీకరణపై ప్రజల్లో కొంత అపోహ ఉందని మంత్రి పేర్నినాని తెలిపారు. ఈ క్రమంలో.. మరోసారి అన్ని ప్రాంతాల ప్రజల అభిప్రాయాలను పరిగణలోనికి తీసుకుంటామని తెలిపారు.

ఈ వికేంద్రీకరణ బిల్లు ఎందుకు పెట్టాం.. మూడు రాజధానుల అంశంపై మరోసారి ప్రజలకు స్పష్టంగా తెలియజేస్తామని తెలిపారు. ఆయా జిల్లాల ప్రజల విజ్ఞప్తులను పరిగణలోకి తీసుకోని.. త్వరలోనే పూర్తిస్థాయి బిల్లుతో ముందుకు వస్తామని మంత్రి పేర్నినాని స్పష్టం చేశారు.

అదే విధంగా.. వరదలు, వర్షాలపై మంత్రి పేర్నినాని మాట్లాడుతూ.. వరదల కారణంగా నష్టపోయిన ప్రతి ఒక్కరిని ప్రభుత్వం ఆదుకుంటుందని మంత్రి పేర్నినాని తెలిపారు. ప్రతి ఇంటికి రూ. 2 వేలు, ఇతర నిత్యవసరాలు అందిస్తామని పేర్కొన్నారు. పునరావాసం కోసం అన్నిరకాల చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

దీనికోసం ప్రజలు.. 104 సేవలను.. నాలుగు జిల్లాలకు మరింత విస్తృతంగా విస్తరిస్తున్నామని తెలిపారు. ఎలాంటి ఇబ్బందులున్న104 సేవలు వినియోగించుకోవచ్చని స్పష్టం చేశారు. ఇప్పటి వరకు విధినిర్వహణలో ముగ్గురు ఉద్యోగులు చనిపోయారని.. వారి కుటుంబాలకు 25 లక్షల చొప్పున నష్టపరిహారం అందిస్తామని తెలిపారు. భారీ వరదలకు.. 10 మంది మృత్యువాత పడ్డారని పేర్కొన్నారు. వీరి కుటుంబాలకు 5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా అందిస్తామన్నారు.

అదే విధంగా పంట నష్టపోయిన రైతులకు 80 శాతం సబ్సిడీతో రైతులకు విత్తనాలు సరఫరా చేస్తామని .. నష్టపోయిన ప్రతి రైతుకి ప్రభుత్వం తరపున పరిహారం ఇస్తామని తెలిపారు. వరద బీభత్సాన్ని ఎదుర్కొవడానికి అన్ని శాఖల సమన్వయంతో పనిచేస్తున్నామని మంత్రి పేర్నినాని తెలిపారు.

## నరేంద్రమోడీ ప్రభుత్వాన్ని అధికారంలో నుండి గద్దె దించాలి



**రాజధాని వార్తలు,** అమరావతి, మంగళగిరి:

- రాష్ట్ర స్థాయి సదస్సులో మాట్లాతున్న "సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ"
- ప్రజాతంత్ర వాదులు, లౌకిక వాదులు, కమ్యూనిస్టులు అందరూ ఏకం కావాలి
- బీజేపీ, ఆర్. యస్. యస్.ను సైద్ధాంతికపరంగా కమ్యూనిస్టులు ఎదిరించ గలరు,
- బీజేపీ,ఆర్.యస్,యస్, యొక్క మన వాదాన్ని మత వాదాన్ని,వారి సిద్ధాంతాన్ని సైద్ధాంతికంగా అడ్డుకోగలిగిన శక్తి ఒక్క కమ్యూనిస్టులకు మాత్రమే ఉంది,
- ఈ దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని ఓడించడానికి దేశవ్యాప్తంగా లౌకిక శక్తులను ప్రజాతంత్ర శక్తులను కూడగట్టడానికి పూనుకోవాలి,
- కమ్యూనిస్టు ఉద్యమ పునరేకీకరణ జరగాలి అందరూ ఏకం కావాలి
- భారతదేశ రాజకీయాలలో మార్పు రావాలంటే కమ్యూనిస్టులు ప్రజాతంత్ర వాదులను సెక్యులర్ పార్టీల అందరినీ కూడగట్టి బీజేపీని ఆర్ఎస్ఎస్ ను ఓడించే విధంగా ప్రథమ కర్తవ్యంగా పెట్టుకోవాలి,
- దీర్ఘకాలంగా కమ్యూనిస్టు పార్టీలకు వామపక్షాలకు భవిష్యత్తు ఉండాలంటే కమ్యూనిస్టు ఉద్యమ పునరేకీకరణ జరగాలి
- కమ్యూనిస్టులు రాజకీయాలను ప్రభావితం చేయాలన్నా ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు పై వాటి ప్రభావం ఉండాలన్నా ఖచ్చితంగా కమ్యూనిస్టుల బలము పెరగాలి

## విఐటి ఎపి-ఇంటెల్, బోస్టన్ ఐటి సొల్యూషన్స్ మధ్య అవగాహన ఒప్పందం

- అమరావతి:విఐటి-ఎపి విశ్వ విద్యాలయం - ఇంటెల్ (Intel) మధ్య IoTలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు -విఐటి-ఎపి విశ్వ విద్యాలయం - బోస్టన్ ఐటి సొల్యూషన్స్ (Boston IT Solutions) మధ్య అవగాహన ఒప్పందం

**రాజధాని వార్తలు, అమరావతి:** విఐటి-ఎపి విశ్వవిద్యాలయం మరియు ఇంటెల్ (Intel) మధ్య మెమోరాండం ఆఫ్ అండర్స్టాండింగ్ (MOU) సంతకం కార్యక్రమం నవంబర్ 18, 2021 న వర్చ్యువల్ విధానంలో జరిగింది. ఇటీవల ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డాఎం ఎస్.వి. కోట రెడ్డి మరియు ఇంటెల్ కంట్రీ మేనేజర్, సప్లై చైన్, జితేంద్ర చద్దా మెమోరాండం ఆఫ్ అండర్స్టాండింగ్ పై సంతకాలు చేసారు. ఈ MoU యొక్క ముఖ్య ఉద్దేశ్యం విఐటి-ఎపి విశ్వవిద్యాలయంలో ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (IOT)లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సు ఏర్పాటు చెయ్యటం. IOT అనేది ఒక అధునాతన సాంకేతికత, ఇది ఇంటర్నెట్ ద్వారా ఒకదానితో ఒకటి కమ్యూనికేట్ చేయగల మరియు డేటాను మార్పిడి చేయగల యంత్రాలు మరియు పరికరాల యొక్క గ్లోబల్ నెట్‌వర్క్‌ను సృష్టించటానికి ఉపయోగపడుతుంది. ఈ సెంటర్ ద్వారా పరిశ్రమకు, విద్యార్థులకు మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించడానికి మరియు అధ్యాపకులు, విద్యార్థులు IoT- సంబంధిత సమస్యలపై పరిశోధన చేయడానికి , కొత్త పద్ధతులు మరియు అల్గారిథమ్‌లను అభివృద్ధి చేయడానికి మరియు IOT ద్వారా సామాజిక సమస్యలను పరిష్కరించడానికి అవకాశం కలుగుతోంది.

అదేవిధంగా ఇదే రోజున విఐటి-ఎపి విశ్వవిద్యాలయం మరియు బోస్టన్ ఐటి సొల్యూషన్స్ (Boston IT Solutions) మధ్య మెమోరాండం ఆఫ్ అండర్స్టాండింగ్ MOU సంతకం కార్యక్రమం కూడా వర్చ్యువల్ విధానంలో జరిగింది. ఈ (MOU) కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డా. ఎస్.వి. కోట రెడ్డి, గ్లోబల్ హెడ్ అఫ్ ఏ.ఐ. ఎడ్యుకేషన్ అండ్ సోలుషన్స్ లక్ష్మి నాగేశ్వరి మెమోరాండం ఆఫ్ అండర్స్టాండింగ్ పై సంతకాలు చేసారు. ఈ MOU యొక్క ముఖ్య ఉద్దేశ్యం ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (AI) మరియు రోబోటిక్స్‌లో తాజా సాంకేతికతలపై ఉమ్మడి పరిశోధన & కన్సల్టెన్సీ పనిని నిర్వహించడం, రియల్‌టైమ్ అప్లికేషన్‌లను సంయుక్తంగా రూపొందించడం. అంతే కాకుండా విద్యార్థులు వారి విద్యా అవసరాలతో పాటు సామర్థ్యాలను పెంపొందించడానికి ఇంజనీరింగ్ వాతావరణంలో పని చేయడంలో అనుభవాన్ని పొందే అవకాశాన్ని కూడా అందిస్తుంది.



ఈ కార్యక్రమాలలో విఐటి-ఎపి విశ్వవిద్యాలయ డైరెక్టర్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (AI) మరియు రోబోటిక్స్ డా.హరి సీత, డీన్ (స్కూల్ అఫ్ కంప్యూటర్ సైన్సు అండ్ ఇంజనీరింగ్) డా.ఎస్.వి.సుధా, ఇంటెల్ ప్రోగ్రాం హెడ్ గిరీష్ , డైరెక్టర్ సుమీత్, ప్రదీప్, బోస్టన్ ఐటి సోలుషన్స్ నుండి వెంకట్, విద్యార్థులు, అధ్యాపక సభ్యులు విశ్వవిద్యాలయ సిబ్బంది హాజరయ్యారు.

## 'ఇప్పుడు ఇంటర్వెల్ మాత్రమే.. శుభం కార్డుకు చాలా సమయం ఉంది'

- మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వెల్లడి

అమరావతి: మూడు రాజధానుల బిల్లు ఉపసంహరణపై మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్పందించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. న్యాయపరమైన చిక్కుల వల్లే ఈ పరిస్థితి ఉండొచ్చు. కేబినెట్ సమావేశంలో నేను లేను. పూర్తి వివరాలు తెలీదు. ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా కట్టుబడి ఉంటాం. ఇప్పుడు ఇంటర్వెల్ మాత్రమే. శుభం కార్డుకు చాలా సమయం ఉంది. రాజధాని పేరుతో ఉద్యమం చేసేది పెయిడ్ ఆర్టిస్టులే అని మంత్రి పెద్దిరెడ్డి అన్నారు.

ఇదే విషయంపై మంత్రి కొడాలి నాని స్పందిస్తూ.. కొందరు కోర్టుకెళ్లి అడ్డంకులు సృష్టించారు. అమరావతిపై ఏపీ కేబినెట్‌లో చర్చించాం. కేబినెట్ నిర్ణయాన్ని అసెంబ్లీలో వివరిస్తామని మంత్రి కొడాలి నాని అన్నారు.

కాగా, మూడు రాజధానులపై ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మూడు రాజధానుల బిల్లును వెనక్కి తీసుకుంటున్నామని ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు అడ్వకేట్ జనరల్ తెలిపారు. మూడు రాజధానులపై అసెంబ్లీలో పూర్తి వివరాలు వెల్లడిస్తామన్నారు. కాసేపట్లో అసెంబ్లీలో సీఎం వైఎస్ జగన్ అధికారికంగా ప్రకటిస్తారని ఏజీ కోర్టుకు తెలిపారు.

## వరి చేలు పరిశీలిస్తున్న పరిశీలిస్తున్న బిజెపి బృందం

**రాజధాని వార్తలు,ఈస్ట్ గోదావరి:** బిజెపి జిల్లా ప్రధానకార్యదర్శి మోకా వెంకటసుబ్బారావు, అమలాపురం మండలం లోని నడిపుడి జనుపల్లి నల్లమిల్లి బండారులంక పలు ప్రాంతాల్లో పడిపోయిన వరి చేలను పరిశీలించారు గత 15 రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వరి పంట పడిపోవడం వల్ల రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది అని రైతులు తెలిపారు. నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని వారికి కావలసిన ఆర్థిక సహాయం విత్తనాలు ఎరువులు పురుగుమందులు వెంటనే అందించాలని,ఇన్సూరెన్స్ వర్తించేలా చర్యలు చేపట్టాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు.



ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు అరిగెల వెంకటరామారావు ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి దేవాదుల సూర్యనారాయణమూర్తి అమలాపురం రూరల్ మండల అధ్యక్షుడు గుమ్మల్ల రెడ్డి నాయుడు అమలాపురం రూరల్ కిసాన్ మోర్చా అధ్యక్షులు నాయుడు అమలాపురం టౌన్ ప్రధాన కార్యదర్శి హరితేజ వెంకటేష్ ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు ఎస్ శంకరం తదితరులు పాల్గొన్నారు

Reachout to Over 2 Lakh readers via Rajadhani Vartalu

Ph: 9440662699
rajadhanivartalu.com

## యాంటీబయోటిక్స్ వరమా.. శాపమా..?



యండి. ఉస్మాన్ ఖాన్
సీనియర్ జర్నలిస్టు ,
సీనియర్ కెమిస్టు



ఆరోగ్యం పట్ల ఈనాడు ప్రజల్లో అవగాహన పెరిగినమాట నిజమే అయినా, ఔషధాల వినియోగం విషయంలో మాత్రం బాగా వెనుకబడే ఉన్నారని చెప్పాలి. చిన్నచిన్న సమస్యలకే పెద్ద పెద్ద మందులు వాడిస్తున్నారు, వాడేస్తున్నారు. జలుబు, జ్వరం, తలనొప్పిలాంటి సమస్యలకు హైడోసు మందులు వినియోగిస్తున్నారు. సాధారణ సుస్తీలకే యాంటిబయోటిక్స్ వినియోగం సర్వసాధారణమై పోయింది. చాలామంది వైద్యులు వ్యాధి ప్రాథమిక దశలోనే భయంకరమైన యాంటిబయోటిక్స్ సిఫారసు చేస్తున్నారు. అర్హతలేని గ్రామీణ వైద్యులు కూడా స్థాయికి మించిన వైద్యంతో ప్రజల ఆరోగ్యంతో చెలగాట మాడుతున్నారు. నిజానికి యాంటిబయోటిక్స్ రోగుల పాలిట గొప్పవరం. సరైన విధానంలో, బాధ్యాతాయుతంగా వినియోగిస్తేనే అవి వరంగా పరిణమిస్తాయి. ఇష్టం వచ్చినట్లు వాడితే మాత్రం శాపంగా మారి దుష్ఫలితాలకు కారణమవుతాయి. ప్రమాదకరమైన సూక్ష్మక్రిములపై వజ్రాయుధాలుగా పనిచేసేఈ మందులను విచ్చలవిడిగా వాడితే మేలు కన్నా కీడే ఎక్కువ జరుగుతుందని మరువకూడదు. చిన్నచిన్న వైరల్ ఇన్‌ఫెక్షన్లకే యాంటీబయోటిక్స్‌ను ఇష్టారాజ్యంగా వాడుతూపోతే హానికరమైన సూక్ష్మక్రిములు నిరోధకత పెంచుకొని మొండిఘటాల్లా తయారవుతాయి. అత్యవసర పరిస్థితుల్లో ఔషధాలు సక్రమంగా పనిచేయకుండా అడ్డుకుంటాయి. ఇలాంటి పరిస్థితి కచ్చితంగా పెద్ద విపత్తేనని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూ హెచ్ ఓ) హెచ్చరిస్తోంది.

ఈనాడు ప్రజలు ఏకాస్త సుస్తీ చేసినా మెడికల్ షాపుకు వెళ్ళి వారికి తెలిసిన మందులు కొనేసుకుంటున్నారు. యాంటిబయోటిక్స్ వాడితే తొందరగా తగ్గుతుందన్న అపోహతో తెలిసినవి కొనడమో, లేక మందుల షాపులో అడిగి తీసుకోవడమో మామూలై పోయింది. ఈ క్రమంలో యాంటిబయోటిక్స్ మధ్య ఉండే తేడా తెలియక ఏదిపడితే అది కొనుక్కోవడం జరుగుతోంది. ఈ విధంగా, ప్రతి దానికీ యాంటిబయోటిక్స్ విచ్చలవిడిగా వాడడం వల్ల శరీరం వాటికి అలవాటుపడి పోయి రోగ నిరోధక శక్తి క్షీణిస్తుంది. వ్యాధికారక బ్యాక్టీరియా బలం పుంజుకొని, ఏదైనా కాస్త పెద్దవ్యాధి సోకినప్పుడు ఇక యాంటిబయోటిక్స్ పనిచేయకుండా పోతాయి. మనం అనుకుంటున్నట్లు యాంటిబయోటిక్స్ ఒక్కటే సర్వరోగ నివారిణికాదు. బ్యాక్టీరియాపై మాత్రమే యాంటిబయోటిక్ పనిచేస్తుంది. వైరస్ , ఫంగల్ , ప్రోటోజోఆన్ (protozoan) లపై యాంటిబయోటిక్స్ పనిచేయవు. అదికూడా అన్ని రకాల బ్యాక్టీరియాపై యాంటిబయోటిక్స్ పనిచేస్తాయని చెప్పలేం. కొన్ని, కొన్నిరకాలపై పని చేస్తాయి. మరికొన్ని చాలా రకాలపై పనిచేస్తాయి. వ్యాధిమూలాన్ని, వ్యాధికి కారణమైన బ్యాక్టీరియాను గుర్తించి, తగిన యాంటిబయోటిక్స్ ను నిపుణులు ఎంపిక చేస్తారు. ప్రజల్లో దీనికి సంబంధించిన అవగాహన కల్పించడానికి ప్రపంచ ఆరోగ్యసంస్థ (WHO), ఔషధ రంగ నిపుణులు ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీ చేస్తూనే ఉన్నారు. ప్రతి సంవత్సరం నవంబర్ నెలలో వారంరోజులపాటు ' ప్రపంచ యాంటిబయోటిక్ అవగాహనా వారోత్సవాలు.' కూడా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే డబ్ల్యూ హెచ్ ఓ ఈయేడు యాంటీ బయోటిక్స్ అవగాహనా వారోత్సవాల సందర్భంగా Spread Awareness, Stop Resistance అన్న నినాదాన్ని ఎంపిక చేసింది.

కాని యాంటీ బయోటిక్స్ ప్రయోజనాలకు భిన్నంగా, బాధ్యతా రహితంగా వాటిని వినియోగించడంవల్ల రోగ నిరోధకశక్తి క్షీణించి పోతున్నది. వ్యాధికారక సూక్ష్మక్రిములు యాంటిబయోటిక్స్ కు అలవాటు పడి తమ శక్తిని పెంచుకుంటున్నాయి. అందుకని ప్రజలు యాంటిబయోటిక్స్ వినియోగంపై అవగాహన పెంచుకోవాలి. అర్హత కలిగిన వైద్యుల సిఫారసు మేరకే యాంటిబయోటిక్స్ వినియోగించాలి. ఫార్మాసిస్టులు ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించగలరు. వారి సేవలను వినియోగించుకోవాలి. ఆరోగ్య భారత నిర్మాణంలో వారుకూడా తమవంతు పాత్రను సమర్థవంతంగా నిర్వర్తించడానికి ప్రయత్నించాలి. ఔషధ వినియోగంపై, ముఖ్యంగా యాంటిబయోటిక్స్ వినియోగంపై అవగాహనా కార్యక్రమాలు మారుమూల పల్లెల నుండి మొదలు పెట్టి పట్టణాలకు విస్తరింపజేయాలి. ప్రభుత్వ దవాఖానాలు సమర్థవంతంగా పనిచేస్తే ఈ సమస్యను చాలా వరకు అధిగమించవచ్చు. ఈ విషయాల పట్ల ప్రజల్లో అవగాహన పెరగాలంటే, నిరంతర ప్రయత్నాలు అవసరం. ఔషధశాఖలోని కొంతమంది అధికారులు తమ వ్యక్తిగత శ్రద్ధతో ప్రజల్ని చైతన్యవంతం చేయడానికి తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నారు. ఆపరిధి విస్తరించాల్సిన అవసరం ఉంది. ప్రజలు కూడా ఔషధాల విషయంలో అవగాహన పెంచుకొని నిపుణుల సలహా మేరకే మందులు వాడాలి. వైద్యం వ్యాపారమైపోయిన ప్రస్తుత తరుణంలో నిబద్ధతతో వ్యవహరించే వైద్యులను ఎంపిక చేసుకోవడం ప్రజలకు కత్తిమీద సామే.

- ఈనెల 18 నుండి 24 వరకు వరల్డ్ యాంటిబయోటిక్స్ అవగాహనా వారోత్సవాల సందర్భంగా...

## క్షమాపణ నాటకం...

- ఎపి అసెంబ్లీలో మహిళలను కించపరిచిన వారిపై చర్యలు తీసుకోవాలి.
- 26న నిరసనలకు సిపిఎం కేంద్ర కమిటీ సంఘీభావం
- - బి.వి.రాఘవులు



**రాజధాని వార్తలు:** ప్రధాని నరేంద్రమోడీ చేసిన క్షమాపణ ప్రకటనలో స్పష్టత లేదని, ప్రజల సానుభూతి పొందేందుకు నాటకంలా ఉందని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు అన్నారు. రెండు రోజులుగా జరుగుతున్న తెలంగాణ సిపిఎం రాష్ట్ర కమిటీ సమావేశాల ముగింపు సందర్భంగా ఆ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటి సభ్యులు చెరుపల్లి సీతారాములు, కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డిలతో కలిసి ఆదివారం ఎంబి భవన్‌లో విలేకరులతో మాట్లాడిన రాఘవులు ఏ విషయంలో , ఎవరికి, ఎందుకు క్షమాపణ చెప్పారని ప్రశ్నించారు. కేంద్ర నిర్ణయం వల్ల 750 మంది రైతనులు బలైనందుకా క్షమాపణ? నిరసన తెలిపిన రైతులను కష్టపెట్టినందుకా క్షమాపణ? కేంద్ర మంత్రి కాన్వారుతో రైతులను తొక్కించి చంపినందుకా క్షమాపణ? అని మోడీపై రాఘవులు ప్రశ్నల వర్షం కురిపించారు. ర్కైతులకు నష్టం కలిగించే నల్ల చట్టాలను రద్దు చేస్తామన్న మోడీ ప్రకటనను ఒక నాటకంగా రైతులు భావిస్తున్నారని, కిసాన్ సంయుక్త మోర్చా కూడా అదే అభిప్రాయంతో ఉన్నట్టు అర్థమవుతోందని అన్నారు. నల్ల చట్టాలను పార్లమెంట్‌లో ఉపసంహరించుకునేంత వరకు, ఎంఎస్‌పి చట్టం చేసే వరకు ఉద్యమిస్తామని ప్రకటించిన కిసాన్ సంయుక్త మోర్చాకు అభినందనలు తెలిపారు. కిసాన్ సంయుక్త మోర్చా పిలుపు మేరకు ఈ నెల 26న నిరసన కార్యక్రమాలతో పాటు విజయోత్సవాలు నిర్వహించాలని రైతాంగాన్ని కోరారు. దీనికి సిపిఎం కేంద్ర కమిటీ సంఘీభావం తెలుపుతోందని, పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం ప్రకటించాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు.

లఖింపూర్ కేర్‌లో రైతుల మరణాలకు కారణమైన కేంద్ర మంత్రి తనయుడిని శిక్షించి, మంత్రిని కేబినెట్ నుంచి బర్తరఫ్ చేస్తేనే మోడీ చెప్పిన క్షమాపణకు అర్థముంటుందని రాఘవులు తెలిపారు. రైతు ఉద్యమానికి మద్దతు ప్రకటిస్తూ విద్యుత్ చట్టాలను వాపస్ తీసుకోవాలను తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటన హర్షణీయమని అన్నారు. అప్పుడప్పుడు ప్రజా ఉద్యమాలకు మద్దతు ప్రకటించి ఆ తర్వాత నిశబ్దం వహిస్తారని కెసిఆర్‌పై అపవాదు ఉందని, ఇప్పుడు కేంద్రంపై నికరంగా మాట్లాడి ఆ మచ్చను తొలగించుకోవాలని సూచించారు. హుజూరాబాద్ ఫలితం కారణంగానే కెసిఆర్ ఆ విధంగా స్పందించారని ప్రజలు భావిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రాల హక్కులను బిజెపి కాలరాస్తోందన్నారు. నిలకడ లేదన్న అపవాదు తొలగిపోయేలా కెసిఆర్ వ్యవహరించకపోతే టిఆర్‌ఎస్ పార్టీకి తీవ్ర నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. మానిటైజేషన్ పేరుతో ఎఫ్‌సిఐ గోదాములను కేంద్రం ప్రయివేటుపరం చేస్తుందని రాఘవులు ఆందోళన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా ఉన్న 2.10 కోట్ల మెట్రిక్ టన్నుల సామర్థ్యం ఉన్న గోదాములను 50 సంవత్సరాల పాటు ప్రయివేటు సంస్థలకు లీజుకిచ్చేందుకు కేంద్రం నిర్ణయం తీసుకున్నదని, దీనిపై ఇప్పటి వరకు టిఆర్‌ఎస్ పార్టీ, ముఖ్యమంత్రి కెసిఆర్ స్పందించలేదని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీని రసాభాసగా మార్చడం, మహిళలను అవమానించడం పాలకపార్టీలకు అలవాటుగా మారిందని రాఘవులు అన్నారు. ఎపిలో పాలక, ప్రతిపక్ష పార్టీలు మహిళలను కించపర్చినట్లు ఆ పార్టీల నాయకుల మాటల వల్ల స్పష్టమవుతోందని తెలిపారు. సభలో లేని వారిని ప్రస్తావించి అవమానించడాన్ని ప్రతి ఒక్కరు ఖండించాల్సిందేనని అన్నారు. చంద్రబాబు కంటతడి పెట్టడంపై స్పందిస్తూ, ఆడవారిని అవమానపరిస్తే ఎవరైనా ఆ విధంగానే బాధపడతారని పేర్కొన్నారు. ఎపి అసెంబ్లీలో జరిగిన ఘటనకు స్పీకర్ బాధ్యత వహిస్తూ మహిళలను దూషించిన వారిపై తీవ్రమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయంలో ఉపేక్షిస్తే స్పీకర్‌ను కూడా తప్పు పట్టాల్సివస్తుందన్నారు.

# మద్దతు ధరకు చట్టబద్ధత

- ఎస్‌కేఎం సదస్సులో పాల్గొన్న రైతులు
- ఇక దానిపై పోరుబాట
- రైతు సంఘాల నిర్ణయం
- నేడు లక్నోలో మహాపంచాయత్
- 26న ఢిల్లీ సరిహద్దుల్లో మోహరింపు
- 29న యధావిధిగా పార్లమెంటుకి మార్చ్
- ఉద్యమ కార్యాచరణపై మరోసారి 27న సమావేశం



**రాజధాని వార్తలు,**న్యూఢిల్లీ: వివాదాస్పద వ్యవసాయ చట్టాలను కేంద్రం వెనక్కి తీసుకునేలా చేసిన రైతన్నలు ఇక కనీస మద్దతు ధర కోసం పోరుబాట పట్టనున్నారు. కనీస మద్దతు ధరకు కేంద్రం చట్టబద్ధత కల్పించేంతవరకు ఉద్యమాన్ని కొనసాగించడానికి వ్యూహాలు రచిస్తున్నారు. భవిష్యత్ కార్యాచరణపై చర్చించేందుకు ఢిల్లీలో ఆదివారం సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) సమావేశమైంది.

వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న ఉత్తరప్రదేశ్‌లో బలప్రదర్శన చేయాలని నిర్ణయానికొచ్చింది. సోమవారం లక్నోలో మహాపంచాయత్ కార్యక్రమాన్ని నిర్వహించి, కేంద్రానికి రైతుల బలమేంటో మరోసారి చూపిస్తామని రైతు సంఘం నాయకుడు రాకేశ్ తికాయత్ చెప్పారు. "వ్యవసాయ రంగంలో ఎన్ని సంస్కరణలు తీసుకువచ్చినా రైతన్నల కష్టాలు తీరవు. కనీస మద్దతు ధరకి చట్టబద్ధత కల్పించడమే అతి పెద్ద సంస్కరణ" అని అన్నారు.

పార్లమెంట్‌లో వ్యవసాయ చట్టాల ఉపసంహరణతో పాటు తాము చేస్తున్న డిమాండ్‌లన్నీ కేంద్రం నెరవేర్చేవరకు వెనకడుగు వేసే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. కనీస మద్దతు ధరపై చట్టం చేసేవరకు ఉద్యమం కొనసాగేలా కార్యాచరణ రూపొందించనున్నారు. ఇందుకోసం మరోసారి ఈ నెల 27న సమావేశం కావాలని నిర్ణయించారు. రైతు సంఘాలు ఆరు డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం ముందు ఉంచాయి. వీటిపై తమతో కేంద్ర ప్రభుత్వం చర్చలు ప్రారంభించేదాకా ఆందోళన కొనసాగిస్తామని తేల్చిచెప్పాయి.

## 29న పార్లమెంట్ వరకూ ర్యాలీ

తమ డిమాండ్ల సాధన కోసం కేంద్రంపై ఒత్తిడి పెంచే కార్యక్రమాలను రైతులు ముమ్మరం చేయనున్నారు. సోమవారం లక్నోలో కిసాన్ పంచాయత్‌తో పాటు ఈ నెల 26న ఢిల్లీలో అన్ని సరిహద్దుల్లో మోహరిస్తామని, పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభమయ్యే రోజు అంటే ఈ నెల 29న పార్లమెంట్ వరకు ర్యాలీ నిర్వహిస్తామని రైతు సంఘం నేత బల్బీర్ సింగ్ రాజేవాలే వెల్లడించారు.

## 24న కేంద్ర కేబినెట్ సమావేశం

న్యూఢిల్లీ: వ్యవసాయ చట్టాలను రద్దు చేయడానికి అవసరమైన అధికార ప్రక్రియను త్వరితంగా పూర్తి చేయడానికి కేంద్ర ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తోంది. ఈ నెల 24న (బుధవారం) కేంద్ర మంత్రిమండలి సమావేశమయ్యే అవకాశాలున్నాయని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఈ సమావేశంలో మూడు వివాదాస్పద వ్యవసాయ చట్టాలను వెనక్కి తీసుకోవడానికి కేబినెట్ తీర్మానాన్ని ఆమోదించనుంది.

వచ్చే పార్లమెంటు సమావేశాల్లోనే వ్యవసాయ చట్టాల రద్దు చేస్తామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నెల 29 నుంచి పార్లమెంటు శీతాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఆ సమావేశాల కంటే ముందుగానే కేబినెట్ సమావేశమై చట్టాల రద్దుపై చర్చించి దానికి అవసరమైన తీర్మానాన్ని ఆమోదిస్తుంది. ఆపై ఉపసంహరణ బిల్లుకు తుదిరూపమిస్తారు.

## ప్రధాని మోదీకి బహిరంగ లేఖ

సంయుక్త కిసాన్ మోర్చా ఆదివారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి బహిరంగ లేఖ రాసింది. ఎంఎస్పీకి చట్టబద్ధతతోపాటు మొత్తం ఆరు డిమాండ్లపై రైతులతో తక్షణమే చర్చలు ప్రారంభించాలని పేర్కొంది. అప్పటిదాకా పోరాటం కొనసాగుతుందని తేల్చిచెప్పింది. మూడు సాగు చట్టాలను రద్దు చేస్తామని ప్రకటించినందుకు కృతజ్ఞతలు తెలియజేసింది. "11 రౌండ్ల చర్చల తర్వాత ద్వైపాక్షిక పరిష్కార మార్గం కనుగొనడం కంటే మీరు(ప్రధాని మోదీ) ఏకపక్ష తీర్మానానికే మొగ్గుచూపారు" అని లేఖలో ప్రస్తావించింది.

## రైతు సంఘాల ఆరు డిమాండ్లు

- పంటలకు కనీస మద్దతు ధరకు(ఎంఎస్పీ) చట్టబద్ధత కల్పించాలి.
- గత ఏడాది కాలంగా జరిగిన ఆందోళనల్లో ప్రాణాలు కోల్పోయిన 700 మందికి పైగా రైతు కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలి.
- రైతులపై నమోదు చేసిన కేసులన్నీ ఉపసంహరించుకోవాలి.
- పోరాటంలో రైతుల ప్రాణత్యాగాలకు గుర్తుగా ఒక స్మారక స్తూపం నిర్మించాలి.
- పెండింగ్‌లో ఉన్న వ్యవసాయ విద్యుత్ బిల్లులను మాఫీ చేయాలి. ప్రతిపాదిత విద్యుత్ సవరణ బిలు-2020/21 ముసాయిదాను వెనక్కి తీసుకోవాలి. "దేశ రాజధాని ప్రాంతం, పరిసర ప్రాంతాల్లో వాయు నాణ్యత నిర్వహణ కమిషన్ చట్టం-2021' లో రైతులపై జరిమాన విధించే అంశాలను తొలగించాలి. హా లఖీమ్‌పూర్ ఖేరి ఘటనకు సంబంధించి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి అజయ్ మిశ్రాను పదవి నుంచి తొలగించి, అరెస్టు చేయాలి.


# నైపుణ్యానిదే భవిష్యత్తు..

- నైపుణ్యానిదే భవిష్యత్తు.. సాధారణ చదువులతో ఉపాధి అంతంత మాత్రమే
- డిగ్రీ, ఇంజనీరింగ్ పూర్తి చేసినా సగం మందికే ఉద్యోగాలు
- ఈ నేపథ్యంలోనే నైపుణ్యాభివృద్ధికి కసరత్తు
- ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా పాఠ్య ప్రణాళికల రూపకల్పన
- ఉపాధి వేటలో విజయం సాధించేలా కోర్సుల్లో మార్పులు

**రాజధాని వార్తలు,** హైదరాబాద్: నైపుణ్యంతో కూడిన విద్య అభ్యసిస్తేనే భవిష్యత్తు ఉంటుందని, ఎలాగో డిగ్రీ పూర్తి చేశామనుకుంటే చాలదని స్పష్టమవుతోంది. ఏదో ఒక అంశంలో నైపుణ్యం కలిగిన వారు కూడా ఎప్పటికప్పుడు నైపుణ్యాన్ని పెంచుకుంటూ సాంకేతిక, పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా కొత్త నైపుణ్యాన్ని అవరుచుకోవాల్సిన పరిస్థితి ప్రస్తుతం ఉంది. ఈ నేపథ్యంలోనే ఆ విధంగా పాఠ్య ప్రణాళికలు రూపొందించేందుకు అన్ని స్థాయిల్లోనూ కసరత్తు జరుగుతోంది. డిగ్రీ స్థాయి నుంచి మొదలయ్యే ఈ ప్రక్రియ వృత్తి విద్య కోర్సుల్లోనూ కొనసాగుతోంది.

## ఏటా కుప్పలు తెప్పలుగా..

ఏటా కుప్పలు తెప్పలుగా డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ విద్యార్థులు కోర్సులు పూర్తి చేసుకుని బయటకు వస్తున్నారు. సంప్రదాయ డిగ్రీ కోర్సులు చేసిన వారు ఉద్యోగాల వేటలో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. వేలు, లక్షలు ఖర్చు పెట్టి ఇంజనీరింగ్ చేసిన వారికి కూడా ఉపాధి ఆమడ దూరంలోనే ఉంటోంది. ఏదో ఒక డిగ్రీలో ఉత్తీర్ణులవుతున్న విద్యార్థుల్లో దాదాపుగా సగం మందికి ఉపాధి లభించక పోవడం విస్మయం కలిగించే అంశమే అయినా వాస్తవం. 2020-21 అఖిల భారత సాంకేతిక విద్యా మండలి లెక్కల ప్రకారం తెలంగాణ వ్యాప్తంగా 1,34,763 మంది గ్రాడ్యుయేట్, పోస్టు-గ్రాడ్యుయేట్ కోర్సుల్లో చేరారు. ఇదే సంవత్సరంలో 85 వేల వరకు విద్యార్థులు తమ కోర్సులు పూర్తి చేశారు. అయితే ఉద్యోగాలు పొందిన వారి సంఖ్య 46,539 మాత్రమే. అకడమిక్ పరీక్షల్లో ఉత్తీర్ణులవుతున్నా, నైపుణ్యం ఆశించిన మేర లేకపోవడమే ఈ పరిస్థితికి కారణమని నేషనల్ అసోసియేషన్ ఆఫ్ సాఫ్ట్‌వేర్ అండ్ సర్వీసెస్ కంపెనీస్ (నాస్కామ్) ఇటీవల ఓ అధ్యయనంలో



తేల్చింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సాంకేతిక మండళ్లు కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నాయి. దీంతో నైపుణ్యంతో కూడిన ఉన్నత విద్యను అందించడం ఇప్పుడు అనివార్యమైంది.

### ఇంజనీరింగ్ విద్యకు అదనపు సాంకేతికత

ఈ ఏడాది ఇంజనీరింగ్ విద్యకు మరింత సాంకేతికత జోడిస్తున్నారు. నాస్కామ్‌తో కలిసి ఇటీవల జేఎన్‌టీయూహెచ్ ఓ అవగాహన ఒప్పందం చేసుకుంది. రాబోయే కాలంలో ఏ తరహా సాంకేతికత పరిశ్రమలకు అవసరమో గుర్తించారు. దాన్ని ఇంజనీరింగ్ స్థాయి నుంచే విద్యార్థులకు బోధించడం ఇందులో ప్రత్యేకత. జాతీయ, అంతర్జాతీయ పారిశ్రామిక సంస్థలు ఇందులో భాగస్వామ్యమవుతాయి. ఆ కంపెనీలే అవసరమైన సాఫ్ట్‌వేర్ లాంగ్వేజీని ఇంజనీరింగ్ విద్యార్థులకు అందిస్తాయి. ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్, డేటాసైన్స్ కోర్సుల్లో అంతర్జాతీయ మార్పులను ఎప్పటికప్పుడు ఈ సంస్థలు విద్యార్థుల ముందుకు తెస్తాయి.

మెకానికల్, సివిల్ ఇంజనీరింగ్ కోర్సులు సైతం ఇప్పుడు సాఫ్ట్‌వేర్‌తో అనుసంధానమవ్వాల్సిన అవసరం ఏర్పడింది. ఉదాహరణకు ఓ వాహనం డిజైన్‌లో ముందుగా ఉపయోగించేది సాఫ్ట్‌వేర్. దాని సామర్థ్య పరీక్షలన్నీ కంప్యూటర్‌పైనే రూపొందిస్తారు. అదే విధంగా సివిల్‌లో నిర్మాణ రంగం మొత్తం సాఫ్ట్‌వేర్‌పైనే ఆధారపడింది. దీన్ని దృష్టిలో ఉంచుకుని కంప్యూటర్ భాషతో కూడిన ప్రత్యేక ప్యాకేజీలు నాస్కామ్ విద్యార్థులకు అందిస్తుంది. అంతిమంగా ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా విద్యార్థులు తమను తాము మలుచుకునేందుకు అవకాశం ఏర్పడుతుంది.

## ప్రణాళికల్లో మార్పులు

సంప్రదాయ డిగ్రీ కోర్సులను మరింత మెరుగ్గా అందించేందుకు రాష్ట్ర ఉన్నత విద్య మండలి ఇటీవల ఓ ప్రణాళిక రూపొందించింది. ఇందులో భాగంగా ఈ ఏడాది ప్రయోగాత్మకంగా బీఏ హానర్స్ కోర్సులను ప్రవేశపెట్టింది. తరగతి విద్య తక్కువ, క్షేత్రస్థాయిలో, ప్రాజెక్టు వర్క్ ఎక్కువగా ఉండేలా పాఠ్య ప్రణాళికను రూపొందిస్తోంది. దేశవిదేశాల్లోని ఆర్థిక విధానాలను ఆర్థికశాస్త్ర అధ్యయనంలో జోడిస్తున్నారు.

విధానపరమైన నిర్ణయాలను రూపొందించే శక్తి సామర్థ్యాలు పెంపొందించేలా కోర్సుల్లో మార్పులు ఉండబోతున్నాయని అధికారులు తెలిపారు. మరోవైపు డిగ్రీ కోర్సుల్లోనూ సాంకేతిక విద్యకు పెద్ద పీట వేస్తున్నారు. బీఎస్సీ డేటా సైన్స్‌ను కంప్యూటర్ ఇంజనీరింగ్‌తో సత్సమానంగా తీర్చిదిద్దేలా పాఠ్యాంశాలు రూపొందించారు. బీకాం విద్యార్థి కేవలం సబ్జెక్టుకే పరిమితం కాకుండా విద్యార్థి దశలోనే పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా నైపుణ్యం సాధించేందుకు అవసరమైన బోధన మెళకువలను ప్రవేశ పెడుతున్నారు. బీఏ కోర్సులు చేసినా సాఫ్ట్‌వేర్ వైపు మళ్ళేందుకు వీలుగా కొన్ని రకాల సాఫ్ట్‌వేర్ కోర్సులను అందుబాటులోకి తెస్తున్నారు.

## ఇది గొప్ప మార్పు ...

స్కిల్ డెవలప్‌మెంట్‌తో కూడిన విద్య నేటి తరానికి అవసరం. ఈ దిశగా ఇప్పటికే ప్రయత్నాలు జరుగుతున్నాయి. డిగ్రీ విద్యార్థిని కూడా ఉపాధి వేటలో ఏమాత్రం తీసిపోని విధంగా తయారు చేయాలన్నది లక్ష్యం. ఇంజనీరింగ్ విద్యార్థి కూడా మరింత నాణ్యమైన విద్యను సొంతం చేసుకునేలా ఆలోచనలు చేస్తున్నాం. తద్వారా వీరు భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయి నైపుణ్యాన్ని సొంతం చేసుకునే వీలుంది.

-ప్రొఫెసర్ ఆర్.లింబాద్రి, చైర్మన్, ఉన్నత విద్యామండలి



**చిన్నపాలెం గ్రామ శివారులో నిమ్మతోట సాగుచేస్తున్న రాయపూడి గ్రామ రైతు బడేమియా బృందం**

## రోహిత్ శర్మ -



టీ20 క్రికెట్‌లో రోహిత్ శర్మ అరుదైన మైలురాయిని అందుకున్నాడు. టీ20ల్లో అత్యధిక సార్లు 50కుపైగా పరుగులు చేసిన ఆటగాడిగా హిట్‌మ్యాన్ నిలిచాడు. ఈడెన్ గార్డన్స్ వేదికగా న్యూజిలాండ్‌తో జరిగిన మూడో టీ20లో 56 పరుగులు చేసిన రోహిత్ ఈ ఘనత సాధించాడు. అంతకముందు టీ20ల్లో విరాట్ కోహ్లి 29 సార్లు యాభైకు పైగా పరుగులు చేయగా, తాజాగా రోహిత్ 30 సార్లు సాధించి అతడి రికార్డును అధిగమించాడు.

రోహిత్ 119 ఇన్నింగ్స్‌ల్లో ఈ ఘనత సాధించాడు. రెండో స్థానంలో కోహ్లి ఉండగా, మూడో పాక్ కెప్టెన్ బాబర్ ఆజాం ఉన్నాడు.


## RAJADHANI CLASSFIED Ad. Call
## 9440662699 rajadhanivartalu.com

### విద్య

- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్ మంగళగిరి, 08645-246878
- యస్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి, 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్ మంగళగిరి, 94930657
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ ఏపీ నీరుకొండ 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు 0863-2370444
- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు 0863-2119726

### హాస్పిటల్స్

- అష్రఫ్ మెటర్నిటీ, ఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డా.యంఎ.రెహమాన్, విజయవాడ 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- డా. రహీమ్ బాషా హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, 8008685824
- శాస్త్రి బామ్, ఆయుర్, మంగళగిరి 7999959999
- నుఫేస్ క్లినిక్, డాక్టర్ మెహబూబ్ షేక్ 9849122788
- ఎ.ఏసుబాబు, న్యూసిటీ లింబ్ సెంటర్, గుంటూరు, 9951066705

### సంస్థలు / విక్రేతలు

- వైస్సార్ బహుజన సంక్షేమ సంఘం, 6305479394
- సాగర్ బోర్ వెల్స్ ప్రో.మల్లవరపు రమేష్ బాబు, మంగళగిరి 7981075683, 9652246869
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్, 9908188454
- దివ్య వెడ్డింగ్ కార్డ్స్ విజయవాడ 0866-2479651
- ఫీల్మ్ దర్శకత్వం, ఫిరోజ్, 9246400125
- వీడియో షూటింగ్, హరీష్, 9666643567
- యాన్ఆర్ఐ ఇన్సూరెన్స్, నవీన్ 6305479394
- గాలిసా, యస్ రియల్ ఎస్టేట్ అమరావతి, 7288851163
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- ఈకామర్స్ కన్సల్టింగ్, నవీన్, 9008640610
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్, 9394139239, 8143444459
- ఎల్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్ ,మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వేలియన్సు కంపెనీ,మంగళగిరి info@ivis.net, 040-40038590
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి 8004252422
- చైతన్య జి.జి బ్యాంక్ రాయపూడి, గుంటూరు జిల్లా, 08645-244266
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ ,తాడేపల్లి 0863-2340678
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ ,మాస్క్స్, 001-2489965595
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్, మంగళగిరి, 9959308664
- పాట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్ , మంగళగిరి, 08645-234002
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు, మంగళగిరి 789998999
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, దినుతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ 08645-275239
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్, మంగళగిరి 994860855
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ 7793903754, digitalexponents.in
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220,9989229799
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306

### ధార్మిక సంస్థలు

- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి 0863-999999
- శాంతిదూత మినిస్ట్రీస్ , మంగళగిరి , 9110521321
- జ్ఞానసందం, ఐనవోలు చర్చ్ 8790878542
- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం, 0891-2763332
- యస్.బాలాజీ గుప్తా, అధ్యక్షులు, గుంటూరు జిల్లా ఆర్యవైశ్య సంఘం, 9848129054

### వివాహ వేదికలు

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్: 1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- ముస్లిం వివాహ వేదిక వాట్సాప్ గ్రూప్ అడ్మిన్ 94412 83720
- ఏపీ ముస్లిం మాట్రిమోనియల్స్ వాట్సాప్ గ్రూప్ అడ్మిన్ 70135 92689 (వరకట్నం ఆశించనివారి వివాహ వేదిక)
- For Ads in Rajadhani Vartalu Call 9440662699


## బలహీనవర్గాల అశాజ్యోతి డా. ఎంఎస్ఎస్



**రాజధాని వార్తలు:** అనునిత్యం ప్రజా శ్రేయస్సు కోసం.. ప్రగతి కోసం... శ్రమించిన మంగళగిరి ముద్దుబిడ్డ, బడుగు బలహీనవర్గాల అశాజ్యోతి

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ వైద్య ఆరోగ్యశాఖా మాత్యులు, మంగళగిరి నియోజకవర్గానికి అభివృద్ధి ని పరిచయం చేసిన నేత, స్వర్గీయ డా. ఎంఎస్ఎస్ కోటేశ్వరరావు , 20 ఏళ్లు గడుస్తున్నా మీ జ్ఞాపకాలు నిత్యం మాకు మీ లోటును గుర్తుచేస్తూనే ఉన్నాయి. మీ అడుగులో అడుగు వెంట నడుస్తూ, నమ్మిన ప్రజల కోసం మీరు చేసిన పోరాటం మాకు స్ఫూర్తినిస్తూనే ఉంటుంది. నేడు మీ 20వ వర్ధంతి సందర్భంగా.. మీ ప్రస్థానాన్ని తలచుకుంటూ ఘన నివాళులు అర్పిస్తున్నాను...

-మహమ్మద్ ఇబ్రహీం
మంగళగిరి నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు

**ఉన్నత విలువలతో రాజకీయాలకు వన్నె తెచ్చిన నేత, మంగళగిరి నియోజకవర్గ అభివృద్ధికి నాంది పలికిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు స్వర్గీయ డా. ఎమ్.ఎస్.ఎస్. కోటేశ్వరరావు గారి 20 వ వర్ధంతి సందర్భంగా ఆ మహానేతకు ఘన నివాళులు అర్పిస్తున్నాను.**

**-నారా లోకేష్**
**టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి**

## ఎయిమ్స్ ఆసుపత్రి

నవ్యనగరం ఎయిమ్స్ ఆసుపత్రి ఓపీ వద్ద కిటకిటలాడుతోన్న రోగులు. ఓపీ ఫీజు రూ. 10 చెల్లించేందుకు క్యూలైనులో బారులు తీరిన



రోగులు. అయిదు కౌంటర్లు ఏర్పాటు చేసినా ఓపీ ఫీజు చెల్లించేందుకే ఇబ్బంది పడుతోన్న రోగులు.

# ప్రజానేత కు పట్టం

- కొండపల్లి మున్సిపల్ చైర్మన్ గా చుట్టుకుదురు శ్రీనివాసరావు
- పార్టీ కోసం సర్వశం కోల్పోయిన నిజమైన కార్యకర్త...
- అధికార పక్షానికి ఎదురుడ్డిన ధీరుడు....
- అధినేతకు మద్దతుగా నిలిచిన నిజమైన తెలుగు తమ్ముడు..
- మట్టి కుంభకోణంలో అధికార పార్టీ కి చెమటలు పట్టించిన పోరాట వీరుడు.
- చుట్టుకుదురు శ్రీనివాసరావు చైర్మన్ పదవి పార్టీని నమ్ముకున్న ప్రతి కార్యకర్తకు దక్కిన గౌరవం




**రాజధాని వార్తలు:** కొండపల్లి మున్సిపాలిటీ చైర్మన్ పదవి చుట్టుకుదురు శ్రీనివాసరావు కు దాదాపుగా ఖరారైనట్లు తెలుస్తోంది. ఇబ్రహీంపట్నం చెందిన ఒక నాయకుడు కి అనుకున్నా, పార్టీ కార్యకర్తలు, ముఖ్య నేతలు మాత్రం చుట్టుకుదురు శ్రీనివాసరావు వైపే మొగ్గు చూపినట్లు తెలుస్తోంది. మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు కొండపల్లి అడవి కోరి ల మీద చేసిన పోరాటానికి మద్దతుగా, అధికార పక్షానికి ఎదురొడ్డి నిలిచి, క్వారీ ఈ విషయంలో అధికార పక్షానికి చెమటలు పట్టించిన తెలుగుదేశం కార్యకర్తగా చుట్టుకుదురు శ్రీనివాసరావు చేసిన పోరాటం పార్టీ గుర్తించినట్లుగా తెలుస్తోంది. ధన బలం కలిగిన నేతల కంటే ప్రజా బలం కలిగిన ఇలాంటి నేతలకు పదవిస్తే పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు న్యాయం చేసినవాళ్లు అవుతారని మరింత బలోపేతం చేసే అవకాశం ఉందని కార్యకర్తల అభిప్రాయం.

మున్సిపాలిటీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గా పార్టీని ముందుకు నడిపిస్తూ, గత ప్రభుత్వంలో ఉమా ఇచ్చిన మాట కోసం కోట్ల విలువైన భూమిని పేద ప్రజలకు ఇచ్చిన గొప్ప మనసున్న మారాజు చుట్టుకుదురు శ్రీనివాసరావు

ఇలాంటి వ్యక్తికి పదవి ఇవ్వటం అంటే ప్రజా నేతకు పట్టం కట్టినట్లే

# వ్యభిచారం కేసులో బసవయ్య అరెస్టు



**రాజధాని వార్తలు,** తుళ్లూరు: వ్యభిచారం కేసులో టీడీపీ నేత, అమరావతి దళిత జేఏసీ నేత చిలకా బసవయ్యను ఆదివారం గుంటూరు జిల్లా తుళ్లూరు పోలీసులు అరెస్టు చేశారు. రాయపూడి - మోదుగ లింగాయపాలెం గ్రామాల మధ్య ఓ రేకుల షెడ్డులో తుళ్లూరుకు చెందిన ఓ యువతితో రాసలీలలు సాగిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. దళిత జేఏసీ పేరిట కార్యకలాపాలు నిర్వహిస్తూ మహిళలను లొంగదీసుకుంటున్నాడనే ఆరోపణలు బసవయ్యపై ఉన్నాయి. యువతితో రాసలీలల్లో ఉండగా వీరికి కాపలాగా ఉన్న రామచంద్రవర్మ అనే వ్యక్తిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.


COVID19- Helpline: 104

'S' Rice Suppliers,
Eat Healthy
Ph: 9849741984

Apartment for SALE

Sri Vallabha Heights
Devapuram 1st line,
NTR Stadium back side
opp: ESI hospital ground,
Guntur town, Sft: 1750
Northeast facing
* Car parking available * 3rd floor,
3 bed rooms * Apartment
construction in 2017, 4 years old,

Call : 9440662699





-రాజధాని వార్తలు స్టాఫ్

9440662699
Rajadhanivartalu.com

vitap.ac.in
admission@vitap.ac.in
0863-2370444

# విద్య పర్యాటకం సాంస్కృతికం వ్యాపారం

srmap.edu.in
admissions@srmap.edu.in
800-599-2233

## మూలవాసులపై వ్యవస్థల మూకుమ్మడి దాడిని

# నిలువరించే ప్రయత్నమే 'జై భీమ్'

**రాజధాని వార్తలు, డెస్క్:**

కుల వ్యవస్థ ప్రారంభం నుంచి మూల వాసులపై జరుగుతున్న ప్రజా వ్యవస్థల (ఆదిమ, గిరిజన, దళితులపై) మూకుమ్మడి దాడులను అడ్డుకునే ప్రయత్నమే జై భీమ్. బాబాసాహెబ్ రచించిన రాజ్యాంగం దేశంలోని ప్రతి పౌరుడికి ప్రాథమిక హక్కులతో పాటు వ్యక్తిగత రక్షణ ఇచ్చినప్పటికీ ఫలితం మాత్రం శూన్యం. ప్రజాసామ్యానికి మూల స్థంభాలయిన ప్రజాప్రతినిధుల ఎన్నిక, అధికార యంత్రాంగం, స్వతంత్ర్యంగా పనిచేయాల్సిన న్యాయవ్యవస్థలపై కూడా కుల, ధన ప్రభావం ఉండటమే ఇందుకు కారణం. ఇదే విషయాన్ని దర్శకుడు జ్ఞానవేల్ జై భీమ్‌లో హృద్యంగా తెరకెక్కించడం ప్రశంసనీయం. అట్టడుగు వర్గాల జీవన పోరాటాన్ని, వారిపై జరిగే రాజ్య హింసను రాయడానికి, లేదా తెరకెక్కించడానికి ఆయా వ్యక్తులు ప్రజాజీవితం లేదా, ప్రజా ఉద్యమాలు, లేదా కమ్యూనిస్టు ఉద్యమాలు, మార్సిస్టు సాహిత్యాలతో పరిచయం కలిగి తప్పనిసరి.



### పేదరికమే శాపం

1993లో తమిళనాడులోని నైవేలీకి దగ్గర్లోని కడవలూరులో జరిగిన యాధార్థ ఘటననే జై భీమ్‌గా రూపొందించారు. ఇందులోని సూర్య పోషించిన లాయర్ పాత్ర నిజజీవితంలో లాయర్ చంద్రుది. ఆధిపత్య కులాల వారు ఎలుకలు, పాములు పట్టుకునే సంచార జాతులను అవసరానికి ఎలా ఉపయోగించుకొని ఆపై ఎలా ఛీత్కరించుకుంటారో ఈ సినిమాలో కళ్లకుకట్టినట్లు చూపారు. పేదవారి నీతి, నిజాయితీలకు ఏమాత్రం గౌరవం దక్కదు సరికదా.. అడుగడుగున వారిపై జులుం.. హింసను ప్రేరేపిస్తాయి. ప్రస్తుత కాలంలో బాధితులే నిందితులుగా మారుతుండటం అత్యంత విషాదం. హీరో రాజకన్ను ఆ ఊరి ప్రసిడెంట్ ఇంట్లో పామును పట్టి డబ్బులు కూడా వద్దని, కిందపడిన బంగారాన్ని కూడా నమ్మకంగా ప్రసిడెంట్ భార్యకు అప్పగిస్తే నగలు పోగానే వాడే

తీశాడంటూ పోలీసులకు చెప్పడంతో ఆ గూడేనికి ప్రమాదం ముంచుకొచ్చింది. ఆడ,మగ, చిన్నా చితక తేడాలేకుండా అందరినీ పోలీసులు కొట్టడమే కాకుండా మానవత్వం మంటకలిసే పనులు చేస్తారు. లాకప్ డెత్‌ను తప్పుదారి పట్టించడానికి పోలీసు స్టేషన్ నుంచి నిందితులు పారిపోయారని బలమైన సాక్ష్యాలను కోర్టుకు సమర్పిస్తారు. ఈ పరిస్థితుల్లో నిస్సహాయరాలైన బాధితుడి భార్య ' సినతల్లి ' వయోజన విద్య టీచర్ ద్వారా లాయర్ చంద్రు ( హీరో సూర్య)ను కలుస్తుంది. పేదవారికి న్యాయం దక్కాలన్న దృఢ సంకల్పంతో చంద్రు హైకోర్టులో హేబియస్ కార్పస్ పిటిషన్ వేస్తాడు. ఎస్టీ కేసుతో రాజకీయం చేసి పేరు సంపాదించాలని లాయర్ చంద్రు భావిస్తున్నారని దీన్ని కిందికోర్టుల్లో వేయాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోర్టును కోరతాడు. దీంతో ప్రాణం ఎవరిదైనా ఒకటే అని, ఎమర్జెన్సీ రోజుల్లో ఒక విద్యార్థికోసం ఈ పిటిషన్‌ను కేరళ






హైకోర్టులో దాఖలు చేయడంతో ఎన్నో విషయాలు వెలుగులోకి వచ్చాయని చంద్రు త్రిసభ్య ధర్మాసనానికి వివరించడంతో పిటిషన్‌ను కోర్టు స్వీకరిస్తుంది. (సినిమాల్లో ఎప్పుడూ సింగిల్ జడ్జి ఉంటారు. చాలా సార్లు కామేడీగా కూడా పెడతారు.) నిజాన్ని వెలికితీయడం కోసం చంద్రు అన్ని ప్రాంతాలు సొంత ఖర్చులతో తిరుగుతాడు.

నిజాలను ఒక్కొక్కటిగా బయట పెడుతుంటాడు. ఈ నేపథ్యంలో రాష్ట్ర న్యాయాధికారైన అడ్వకేట్ జనరల్ (రావు రమేష్) రంగంలోకి దిగుతాడు. పోలీసులు ఒక వర్గానికి కొమ్ముకాస్తున్నారని సీబీఐ ఎంక్వయిరీని అర్జిస్తాడు లాయర్ చంద్రు. దేశంలోని అనేక కేసులు సీబీఐ కూడా నీరుకార్చిందని ఇద్దరి సభ్యుల ధర్మాసనం తెలియచేస్తూ, మంచి ఆఫీసర్లు కూడా ఉన్నారని వారిని ఎంచుకోమని సలహా ఇస్తుంది. దీంతో చంద్రు ఐపీఎస్ ఆఫీసర్ (ప్రకాష్‌రాజ్)ను ఎంపిక చేసుకుంటాడు. నిందుతుల తరపున అనేక విషయాలు బయటకు వస్తుండటంతో ప్రభుత్వ పరువుపోతుందని, రాజీ చేయాలని అడ్వకేట్ జనరల్ రాష్ట్ర డీజీపీని కోరతాడు. దీంతో సినతల్లిని పిలిచి రాజీ చేసుకోవాల్సిందిగా కోరినా ఫలితం ఉండదు. ఐపీఎస్ అధికారి వాస్తవ ఘటనలను తెలుసుకొని నిజాయితీగా

సాక్ష్యం చెబుతాడు. కేసు అనేక మలుపులు తిరిగి నిజం బయటకు వచ్చి పోలీసులకు శిక్షపడటం .. సినతల్లికి నష్టపరిహారంగా ఇల్లు కట్టించాలని కోర్టు ఆదేశించడంతో సినిమా ముగుస్తుంది.

### సినిమాలో ఆకర్షించే అంశాలు

ఒక సీన్‌లో పిల్లలు కోర్టంతా తిరుగుతూ ఆడుకుంటారు. నిందుతుల తరపున వచ్చేవారి పిల్లలు కోర్టుల్లో ఆడుకోవడం జరుగుతుంటుందని లాయర్ చంద్రు చెప్పారు.

ఇటుకల బట్టీలో పనిచేస్తూ రాజకన్ను తన భార్య సినతల్లికి ఎప్పటికైనా మిద్దె ఇల్లుకట్టిస్తానని చెప్పడం, చివర్లో రాజకన్ను పేరుతో ప్రభుత్వం ఇల్లు కట్టించడం, సినతల్లి నిండు గర్భిణిగా ఉంటూ అనేక చోట్లకు తిరగడం, ప్రేక్షకులను కట్టిపడేసింది. పోలీసులు కొట్టిన దెబ్బలకు స్పృహ

తప్పి పడిపోతే కళ్లల్లో కారం పెట్టి వారికి స్పృహలోకి తేవడం, అలాగే చనిపోయిన రాజకన్నుకు కూడా అలాగే చేయడం, లాకప్‌లో మహిళను వివస్త్రను చేయడం ప్రేక్షకుల హృదయాన్ని కదిలిస్తుంది. వాస్తవ ఘటనలతో ఈ సినిమా మొదటిస్థానంలోకి దూసుకెళితే, వారం రోజుల క్రితం సూర్యాపేటలో నిందితుడిని హింసించి మూత్రం తాగించిన ఘటన విస్తుపోయేలా చేస్తోంది.

డీజీపీ నష్టపరిహారం ఇస్తాం..కేసు వాపసు తీసుకోమని సినతల్లికి చెబితే ' నాపిల్లలు నువ్వు కష్టపడకుండా అన్నం పెడుతున్నావు ఎక్కడివమ్మా ఈ డబ్బులు అని పిల్లలు అడిగితే 'మీనాన్నను చంపిన వారు ఇచ్చిన డబ్బులని ఎలా చెప్పను సార్.. చేతనయితే న్యాయం చేయండి' అని చెప్పడం సినిమాకు హైలెట్.. ఎందుకంటే డబ్బున్న వారు శిక్ష భరించడానికి బదులుగా నష్ట పరిహారం పేరుతో పేదల నోరు



మూయించాలనుకుంటారు.... 99 శాతం అది పనిచేస్తుందికూడా.. అయితే ఆత్మగౌరవం నిలబెట్టుకునే మార్గాన్ని సినతల్లి పాత్ర ద్వారా దర్శకుడు తెలియచేయడం ముదావహం. చివరి సీన్‌లో లాయర్ చంద్రు కాలుమీద కాలు వేసుకొని పేపర్ చదువుతుంటే సినతల్లి కూతురు కూడా భయం..భయంగా ఆయన్ని అనుకరించే ప్రయత్నం చేస్తుంటే లాయర్ చంద్రు ఆమెకు కనుసైగ చేయడం ద్వార చదువు ఔన్నత్యాన్ని, ఆత్మగౌరవాన్ని అవసరతను తెలియచేస్తుంది.

### వాస్తవాలు

పేదలు, సంచార జాతులు, అట్టడుగు వర్గాలు దొంగతనాలు చేస్తారన్నది సామాజికంగా బలపడిన అంశం అదే కోవలో కంచెర్ల కోటేశు



(చెంబు దొంగతనం చేశాడని,) నుంచి కొద్ది రోజుల క్రితం భువన గిరికి చెందిన మరియమ్మకూడా దొంగతనం చేసిందని కేసులు బనాయించి పోలీసులు దుర్మార్గంగా ప్రవర్తించిన విషయం తెలిసిందే. ఈ దేశంలో ప్రతి రోజు ఏదో ఒక చోట ఇలాంటి దాష్టికాలు జరుగుతూనే ఉంటాయి. అయితే వాస్తవాలు వేరే విధంగా ఉన్నాయి. విజయ్‌మాల్యా, (9 వేల కోట్లు) నీరవ్ మోడీ (10 వేల కోట్లు) మొహిల్ చోక్సీ (13 వేల కోట్లు ) లతోపాటు, 38 మంది ఆర్థిక నేరాలకు పాల్పడి దేశం వదిలి పారిపోయినట్లు కేంద్ర మంత్రి అనురాగ్ టాగూర్ గతేడాది పార్లమెంట్‌లో ప్రస్తావించారని 'బిజినెస్ టుడే' ప్రచురించింది. పెద్ద ఎత్తున ఆర్థిక నేరాలకు పాల్పడినవాళ్లల్లో దళితులు, బీసీలు, మైనార్టీలు లేరన్నది కఠిన సత్యం.



1. మైత్యరామ్ రియాంగ్



2. గురుమాత కమలీ సోరెన్



3. చుల్తిమ్ చోంజోర్



4. దళవాయి చలపతి రావు

# పద్మశ్రీ పౌరపురస్కార గ్రహీతలు

## సామాన్యులలో అసామాన్యులు

**రాజధాని వార్తలు, డెస్క్:**

పద్మశ్రీ భారత ప్రభుత్వంచే ప్రదానంచేసే పౌరపురస్కారం. వివిధ రంగాలైన కళలు, విద్య, పరిశ్రమలు, సాహిత్యం, శాస్త్రం, క్రీడలు, సామాజిక సేవ, మొదలగు వాటిలో సేవ చేసిన వారికి ప్రాథమికంగా ఇచ్చే పౌరపురస్కారం.

పౌర పురస్కారాలలో ఇది నాలుగవ స్థానాన్ని ఆక్రమిస్తుంది. అత్యున్నత పురస్కారం భారతరత్న, రెండవది పద్మ విభూషణ్ మూడవది పద్మ భూషణ్, నాలుగవది పద్మశ్రీ. ఈ పురస్కారం పతకం రూపంలో వుంటుంది, దీనిపై దేవనాగరి లిపిలో "పద్మ" "శ్రీ" లు వ్రాయబడి వుంటాయి. ఈ పురస్కారాన్ని 1954లో స్థాపించారు



5. నందప్రస్తి



6. రంగమ్మాళ్ ఇలియాస్ పప్పమ్మాళ్



7. కె వై వెంకటేష్



8. మంజమ్మ జోగతి



9. తులసి గౌడ

### సామాన్యులలో అసామాన్యులు

1. మైత్యరామ్ రియాంగ్ కళకు పద్మశ్రీ అవార్డును అందుకున్నారు. ఆయన త్రిపురకు చెందిన జానపద కళాకారుడు. హెూజాగిరి నృత్యం, బ్రూ జానపద పాటలకు ఆయన చేసిన కృషి ప్రసిద్ధి చెందారు.

2. సామాజిక సేవ విభాగంలో గురుమాత కమలీ సోరెన్ పద్మశ్రీ అందుకున్నారు. ఆమె భారతీయ సనాతన సంతాల్ కళ్యాణ్ ఆశ్రమ స్థాపకురాలు. పశ్చిమ బెంగాల్‌లోని సంతాల్ అణగారిన సమాజం కోసం అవిశ్రాంతంగా పనిచేస్తోంది.

3. చుల్తిమ్ చోంజోర్ సామాజిక సేవకు ఆయన చేసిన క ృషికి పద్మశ్రీ అందుకున్నారు. ఆయన లడఖ్‌కు చెందిన ఒక సామాజిక కార్యకర్త. లడఖ్‌లోని రామ్‌జాక్ నుంచి కర్గాక్ గ్రామం వరకు 40 కీమీ ఎన్‌పీడీ రహదారిని నిర్మించాడు.

4. చలపతిరావు అనే కళాకారుడికి కళల విభాగంలో పద్మశ్రీ లభించింది. ఆయన ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురంలో షాడో పప్పెట్ క్రాఫ్ట్ లెదర్ తోలుబొమ్మలాటలో ప్రసిద్ధ కళాకారుడు. కళల విభాగంలో ఆయనకు పద్మశ్రీ లభించింది. ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురంలో షాడో పప్పెట్ క్రాఫ్ట్ లెదర్ తోలుబొమ్మలాటలో ఆయన ప్రసిద్ధ కళాకారుడు.

5. సాహిత్యం, విద్య విభాగంలో నందప్రస్తి పద్మశ్రీ అందుకున్నారు. ఒడిశాలోని జాజ్‌పూర్‌లో.. దశాబ్దాలుగా పిల్లలకు, పెద్దలకు ఉచిత విద్యను అందించిన ఈ 102 ఏళ్ల నందా సర్ రాష్ట్రపతిని ఆశీర్వదించి సంజ్ఞ చేస్తూ చేతులు కూడా ఎత్తారు.

6.రంగమ్మాళ్ ఇలియాస్ పప్పమ్మాళ్ వ్యవసాయ విభాగంలో పద్మశ్రీ అందుకున్నారు. తమిళనాడు కోయంబత్తూరుకు చెందిన మహిళారైతు. ఎరువు, మొక్కల వ్యర్థాల వంటి సేంద్రి ఎరువులను వ్యవసాయ అవసరాలకు వినియోగించాలని వాదిస్తున్నారు.

7. కేవై వెంకటేష్ క్రీడా విభాగంలో పద్మశ్రీ అందుకున్నారు. పుట్టుకతోనే దివ్యాంగులైన ఆయన ఎన్నో సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొని వివిధ క్రీడల్లో విజేతగా నిలిచాడు. 2009లో 5వ వింటర్ ఒలింపిక్స్‌లో భారత్ తరఫున నాయకత్వం మహించగా, భారత్ 17 పతకాలను గెలుచుకుంది.

8. దేశ చరిత్రలో ట్రాన్స్ జెండర్‌కు పద్మ అవార్డు రావడం ముదావహం. మంజమ్మ జోగతి కళారంగంలో పద్మశ్రీ అందుకున్నారు. ఆమె కర్ణాటక జానపద అకాడమీ చైర్మన్. కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాల్లో జానపద కళలను ప్రాచుర్యంలోకి తీసుకురావడంలో ఆమె కీలకపాత్ర పోషించారు.

9. కర్ణాటకకు చెందిన పర్యావరణ కార్యకర్త తులసి గౌడ సామాజిక సేవకుగాను పద్మశ్రీ అందుకున్నారు. ఆమె 30 వేలకు పైగా మొక్కలు నాటారు. 6గా పలు పర్యావరణ పరిరక్షణ కార్యకలాపాల్లో పాల్గొంటున్నారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., D.No : 5-625, Vadlapudi road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur District, Andhra Pradesh; Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2015 / 66622, Postal Regd No: GTR/84/2016-18, Cell 9440662699,Email: rajadhanivartalu@gmail.com